నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | మార్చి 07, 2024 | www.navatelangana.com

కుళ్లిన కూరగాయలతోనే భోజనం

- కేజీబీవీలో పర్యవేక్షణ కరువు

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలోని కేజీబీవీ గురుకుల హాస్టల్ లో బుధవారం కూలిన కుళ్ళిన కూరగాయలతో విద్యార్థులకు వంట చేశారు. బాత్‌రూమ్‌కు, మరుగుదొడ్లకు తలుపులు లేకపోవడం, బియ్యం లో రాళ్ళు రావడం వాటి సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని సమస్యల పరిష్కారానికి విచ్చేయాలని విద్యార్థినిలు, తల్లిదండ్రులు కోరుతున్నారు.


కుళ్లిపోయిన టమాటలు

తెరుచుకున్న మాధవనగర్ రైల్వేగేట్

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నగరం శివారులోని మాధవనగర్ వద్ద రైల్వే గేట్ ఎట్టకేలకు బుధవారం మధ్యాహ్నం తెరుచుకుంది. అక్కడ రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు చేపడుతున్న విషయం విధితమే. కాగా పనుల నేపథ్యంలో 45 రోజుల క్రితం రైల్వే గేటును పూర్తిగా మూసివేశారు. గేటు వద్ద పనులు పూర్తవడంతో గేటును తెరిచి రాకపోకలను పునరుద్ధరించారు. గతంలో మాదిరి ద్విచక్రవాహనాలకు, కారుల రాకపోకలకు అనుమతిస్తున్నట్టు అధికారులు తెలిపారు.


తెరుచుకున్న మాధవనగర్ రైల్వేగేట్

రైతు నేస్తం.. సాగులో మిత్రుడు

- నూతన సాగు విధానాలపై ఎప్పకప్పడు అవగాహన
- రైతులు వినియోగించుకోవాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ జితేశ్
- ప్రతి మంగళ, శుక్ర వారాల్లో అవగాహన సదస్సులు

నవతెలంగాణ-తాడ్వాయి

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. తాడ్వాయి మండలం ఎర్ర పహాడ్ రైతు వేదికలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రారంభించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతు వేదికలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనుసంధానం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ విధానంలో ప్రారంభించిన కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులు సమన్వయంతో వ్యవసాయంతో పాటు అనుబంధంగా చేపలు, పాడి పశువుల పెంపకం, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందేలా రైతులు నూతన విధానాలు అలవాటు చేసుకోవా లన్నారు. రైతు నేస్తం కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తొలి విడతలో 110 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థను సమకూర్చినట్టు తెలిపారు. దశలవారీగా ఉగాది నాటికి రాష్ట్రంలోని మొత్తం 2601 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్సు విస్తరించనున్నట్టు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు ప్రతి మంగళ, శుక్రవారం రోజుల్లో నిష్ణాతులైన వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులను సంప్రదించి తమ సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చని తెలి పారు. పెట్టుబడులు తగ్గించుకోవడం, నూతన వంగడాల తయారీ, అధిక దిగబడు లను సాధించేందుకు పాటించా ల్సిన పద్ధతులపై సవివరంగా రైతులకు శాస్త్రవేత్తలు వివరిస్తారని తెలిపారు .ఈ అవకాశాన్ని ప్రతి రైతు ఉపయోగించుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి,మత్స్య శాఖ అధికారి వరద రెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ నల్లవెల్లి కపిల్ రెడ్డి, ఎంపీటీసీ జలంధర్ రెడ్డి, తహసిల్దార్ రహీముద్దీన్, ఎంపీడీవో సయ్యద్ అలీ, ఏవో శ్రీకాంత్ , ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు ఉన్నారు.


రైతువేదికలతో రైతులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు



మేయర్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి నినాదాలు చేస్తున్న కార్యకర్తలు, నాయకులు

ధర్నాకు మాజీ ఎమ్మెల్యేలు దూరం

- నిరుత్సాహానికి గురైన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

అధికారం కోల్పోయిన తర్వాత ప్రతిపక్ష హోదాలో తొలిసారి ఎల్ఆర్ఎస్‌పై నియోజకవర్గాల వారీగా బీఆర్ఎస్ పార్టీ బుధవారం రాష్ట్ర వ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది. కాగా నిరసనలకు తాజా మాజీ ఎమ్మెల్యేలు దూరంగా ఉండటంతో పార్టీ శ్రేణులు నిరుత్సాహానికి గురైయ్యారు. ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి ఇతర పార్టీల్లోకి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివెళ్తున్నారు. వారిని నిలువరించడంతో పాటు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి ప్రజాక్షేత్రంలో నిలవాలని పార్టీ ఆశించినా.. మాజీ ఎమ్మెల్యేలతో పాటు ముఖ్య నాయకులు దూరంగా ఉండటంతో నిరసన కార్యక్రమాలు నీరసించినట్టు సాగాయి. ఎమ్మెల్సీ కవిత, మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేశ్‌గుప్త, షకీల్ ఆమేర్, జీవన్‌రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్ ఏ ఒక్కరూ హాజరు కాలేరు. నాయకుల తీరు అలా గుంటే కార్యకర్తలు నిరుత్సాహానికి గురై పక్క పార్టీల వైపు చూసే అవకాశం ఉందని, కావున మాజీ ఎమ్మెల్యేలు సైతం ఇలాంటి నిరసనల్లో పాల్గొని కార్యకర్తల్లో ఉత్సాహం నింపాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు సూచిస్తున్నారు.

'హస్త'గతమైన చైర్మన్‌గిరి

- మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్‌గా షేక్ మున్నా

నవతెలంగాణ-ఆర్మూర్

గత కొన్ని నెలల నుండి జరుగుతున్న నాటకీయ పరిణామాల మధ్య మున్సిపల్ చైర్మన్ గిరి హస్తగతమైంది. వైస్ చైర్మన్ గా ఉన్న షేక్ మున్న ఇన్చార్జి చైర్మన్‌గా కొనసాగాలని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఈ నెలలో నిర్వహించాల్సిన బడ్జెట్ సమావేశానికి షేక్ మున్న అధ్యక్షత వహించాల్సిందిగా ఉత్తర్వులో పేర్కొన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కోడ్ కూయకముందే బడ్జెట్ సమావేశాలు నిర్వహించుకొని, మున్సిపాలిటీ వార్డుల సమస్యలను ఖర్చులపై చర్చించే అవకాశం కల్పించడంతో చైర్మన్ పదవి హస్త గతమైంది. బి ఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు చైర్పర్సన్ పండిత్ వినీత పవన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడం, ఆ తర్వాత నాటకీయ పరిణామాల మధ్య కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాగా గత కొన్ని నెలల నుండి చైర్మన్ పీఠం కోసం ఇరువర్గాలు ఎత్తుకు పైఎత్తులు వేసిన విషయం విదితమే.


ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, వినయ్‌రెడ్డితో షేక్‌మున్నా

ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలు చెయ్యొద్దు

- మాజీ విప్ గంపగోవర్ధన్

నవతెలంగాణ-కామారెడ్డి

ఎల్ఆర్ఎస్ ఫీజుల వసూలకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా నిర్వహించిన నిరసనలో మాజీ విప్ గంపగోవర్ధన్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నుండి ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలు చెయ్యడాని ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ఫీజు కట్టాలని అన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ఉత్తంకుమార్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వం బీద మధ్యతరగతి ప్రజల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తుందని ఎల్ఆర్ఎస్‌కు ఫీజులు ఉండకూడదని అన్న నాయకులు నేడు వారి ప్రభుత్వ హయాంలో ఎల్ఆర్ఎస్ ఫీజులు కట్టాలని అనడం సిగ్గుచేటు అన్నారు. ఎల్ఆర్ఎస్ ఫీజులు వసూలు చేస్తే ఉద్యమాలు చేస్తామన్నారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టి ఆడియోలకు వినతి పత్రాలు అందజేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ నిట్టు జాహ్నవి, సాయి సుదీర్, కామారెడ్డి నియోజకవర్గ నాయకులు ఐసిడిఎంఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, సీనియర్ నాయకులు రమేష్ గుప్తా, 47వ వార్డ్ కౌన్సిలర్ గరిగంటి సప్న లక్ష్మీనారాయణ, లలిత, రావుల ప్రభాకర్, జనార్ధన్, నల్లవెల్లి అశోక్ , కార్యకర్తలు, యువజన విభాగం, మహిళా విభాగం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న మాజీ విప్, మున్సిపల్ చైర్‌పర్సన్ తదితరులు

సభ్యుల గైర్హాజరు.. వీగిన అవిశ్వాసం


సభ్యుల గైర్హాజరుతో ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

నవతెలంగాణ-రామారెడ్డి

మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వైస్ ఎంపీపీ రవీందర్ రావు పై అవిశ్వాస తీర్మానం నోటీసుపై ఆర్డీఓ రంగనాథ రావు ఆధ్వర్యంలో బలనిరూపణ నిర్వహించగా ఎంపీటీసీ సభ్యులు ఎవరు హాజరు కాకపోవడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. అధికారులు ఇచ్చిన సమయం పూర్తి కావడంతో అవిశ్వాసం నిరూపణ కాలేదని తెలిపారు. నవ తెలంగాణ మంగళవారం ముందుగానే అవిశ్వాసం నెగ్గెనా..? అనే శీర్షికతో కథనం ప్రచురించిన విషయం విధితమే. ముగ్గురు సభ్యులు క్యాంపునకు వెళ్లారని, ఎంపీపీతో పాటు మద్దతు ఇవ్వకపోవచ్చని ముందే తెలియజేసింది. సొంత పార్టీ వైస్ ఎంపీపీపై అవిశ్వాసం బలపరీక్షలో అధికార పార్టీ సభ్యులు పాల్గొన్నారని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు గతంలోనే సూచించారని, అందుకే బలపరీక్షలో పాల్గొనడం లేదని అధికార పార్టీ ఓ ఎంపీటీసీ తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంఆర్ఓ లక్ష్మణ్ ,ఎంపీడీఓ సవితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు అందని వేతనాలు

- ఆర్థిక ఇబ్బందులతో అవస్థలు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని ఆయాగ్రామా పంచాయతీలలో పని పారిశుధ్య కార్మికులకు వేతనాలు రావడం లేదు. మండలం వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో 62 మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరికి మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు వాపోతున్నారు. కార్మికులకు జీతాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని సతమతం అవుతున్నారు. పంచాయతీలో పారిశుధ్య ఇతర విభాగాల కార్మికులకు మూడు నెలలుగా జీతాలు రాక చాలీచాలని వేతనాలతో బతుకీడుస్తున్న కార్మికులకు నెలనెలా జీతం రాక అప్పులపాలవుతున్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు రూ.8,500, క్యాజువల్ లేబర్‌కు రోజుకు రూ.300 చొప్పున ఇస్తున్న వాటిని కూడా నెలనెలా చెల్లించకపోవడంతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో, తినీతినక విధులకు హాజరవుతున్నారు. సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని కార్మికులు, సంఘాల నాయకులు వాపోతున్నారు. గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణలో ప్రధానపాత్ర పోషించే కార్మికుల బతుకులు దుర్భరంగా మారిందని నెలనెలా ఇవ్వాల్సిన వేతనాలను నెలల తరబడి ఇవ్వకపోవడంతో అప్పు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఎప్పటికైనా ప్రభుత్వం పర్మినెంట్ చేస్తదానే ఆశతో కార్మికులు పని చేస్తున్నారు. పారిశుధ్య, ఎలక్ట్రీషియన్, వాటర్‌మెన్‌గా, క్లరికల్ విభాగాల్లో ఏళ్లుగా చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కనీస వేతనం చెల్లించాలని, నెలనెలా సరిగ్గా జీతాలు ఇచ్చేవిధంగా కృషి చేయాలని కార్మికులు కోరుతున్నారు.

మహిళా ఉద్యోగులు ఎందులోనూ తక్కువ కాదు

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

మహిళా ఉద్యోగులు ఎందులోనూ తక్కువ కాదని, పురుషులతో సమానంగా పని చేస్తున్నారని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరిం చుకొని బుధవారం టీఎన్జీవోఎస్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవలందించిన మహిళా ఉద్యోగులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులను టీఎన్జీవోఎస్ ఆధ్వర్యంలో సన్మానించడం ఆనం దంగా ఉందన్నారు. మహిళలు ఇంటిని చక్కదిద్దినట్లే సమాజ మార్పునకు దోహదపడాలని సూచించారు. మహిళా ఉద్యోగుల సేవలు అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా టీఎన్జీవోస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తు న్నామని తెలిపారు. వివిధ శాఖలలో ఉత్తమ సేవలు అందిస్తున్న మహిళా ఉద్యోగులను టీఎన్జీవోస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సన్మానించుకోవడం ఒక బాధ్యతగా భావిస్తున్నా మన్నారు.

జిల్లా కార్యదర్శి బి. సాయిలు మాట్లాడుతూ టీఎన్జీవోస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగ సోదరీమణులకు టీఎన్జీవోస్ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని, వారి సమస్యలు ఉంటే తమ సంఘం దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం కార్యదర్శి ఎం. నాగరాజు, జిల్లా సహాధ్యక్షులు ఎం. చక్రధర్, టీఎన్జీవోస్ జిల్లా కోశాధికారి ఎం. దేవరాజు, ఉపాధ్యక్షుడు ఎంసీ. పోచయ్య, లక్ష్మణ్ ,సుజాత, జాయింట్ సెక్రెటరీలు రాజిరెడ్డి, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


ఉత్తమ మహిళా ఉద్యోగులను సన్మానించి ప్రశంసా అందజేస్తున్న కలెక్టర్.. హాజరైన మహిళా ఉద్యోగులు

తాగునీటి ఎద్దడి నివారించండి

- ఇంటి పన్నులు వసూలు చేయాలి


మాట్లాడుతున్న ఎంపీడీవో, ఎంపీవో

నవతెలంగాణ-నసురుల్లాబాద్

గ్రామాలలో తాగునీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో పెరిగిపోయిన ఇంటి పన్ను వసూళ్లపై దృష్టి సారించాలని నసురుల్లాబాద్ ఎంపీడీవో నీలావతి, ఎంపీఓ రాము గ్రామపంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శిలతో పాటు ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపీడీవో నీలావతి మాట్లాడుతూ మండల పరిధిలోని 17 గ్రామ పంచాయతీలో ఉన్న గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్ను కులాయి పన్ను వసూల్లో కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, దీర్ఘకాలికంగా పన్నులు చెల్లించని వారిపై వారికి నోటీసులు ఇవ్వాలని వారు ఆదేశించారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో మొక్కల పెంపకానికి కావాల్సిన సదుపాలాన్ని గ్రామ కార్యదర్శిలతో పాటు ఉపాధి హామీ సిబ్బంది స్థలాలు ఏర్పాటు చేసి వాటికి కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న నర్సరీల్లో ప్రజలకు ఉపయోగపడే మొక్కలను నాటాలన్నారు. నీటి కొరత లేకుండా మొక్కలు పెరిగేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పంచాయతీ కార్యదర్శులతో తాగునీటి పై సమీక్ష నిర్వహించారు. రానున్న వేసవికాలం ని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో తాగునీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ నీళ్ల రాని గ్రామాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా చూడాల్సిన బాధ్యత గ్రామ కార్యదర్శి లేదని ఆమె అన్నారు. అలాగే నర్సరీల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంపివో రాము వివిధ గ్రామాల కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రజక ఫెడరేషన్ చైర్మన్‌ను నియమించండి

నవతెలంగాణ-గాంధారి

రజక ఫెడరేషన్కు చైర్మన్‌ను నియమించాలని రజక సంఘం జిల్లా అధ్యక్షులు జువ్వాడి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. గాంధారి మండల కేంద్రంలో బుధవారం జిల్లా రజక రిజర్వేషన్ సమితి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా రజక ఫెడరేషన్ పాలక మండలిని నియమించక పోవడంతో రజకుల సంక్షేమ పథకాలు అందటంలేదని కావున తక్షణమే చైర్మన్‌ను నియమించి బలహీన వర్గాల ప్రభుత్వమని విశ్వసించేలా ఉండాలని అన్నారు. ట్యాంక్ బండ్ పై చిట్యాల ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో జిల్లా నాయకులు చిలువరి అశోక్ రాజ్ , ముత్యాల సాయిబాబా,పట్టణ అధ్యక్షులు కొండాని రాము , మహేష్,మ్యాతరి సాయిలు, ఎర్రొల్ల నాగయ్య ,పిరాజి సాయిలు, సిహెచ్. భూమేష్ ,దమరంచ కిష్టయ్య ,బోర్లం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

సమసమాజ నిర్మాణమే ధ్యేయం

- 10న అంబేద్కర్ సంఘం విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయాలని ప్రతినిధుల పిలుపు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 10 తేదీన జరిగే అంబేద్కర్ సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో అంబేద్కర్ సంఘం కొన్ని సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వెనకబడిన వారికోసం మహనీయుల ఆలోచన వేదికగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. కులం, మతం, అంటరానితనం పేరుతో జరిగిన దాడులలో ప్రజలకు బాధితులకు అంబేద్కర్ సంఘం వారికి మద్దతు గా నిలబడి నిరంతరం పోరాటం చేసిందని గుర్తు చేశారు. అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు కొత్తపల్లి మల్లన్న, రాజలింగం మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కాన్షిరం తదితర మహనీయుల ఆలోచన వేదికగా పురుడు పోసుకున్న అంబేద్కర్ సంఘం సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా నూతన విప్లవాన్ని సృష్టించాలనే సం కల్పంతో అంబేద్కర్ సంఘం ఆవిర్భవించిందని పేర్కొ న్నారు. అంబేద్కర్ సంఘం అనేది ఒక కులానికి ఒక మతానికో కాకుండా ప్రజల వైపు నిలబడిందని అన్నారు. కామారెడ్డి జిల్లాలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఏకీకరణ కోసం కృషి చేస్తామని మహనీయులు ఆలోచన విధానాన్ని ప్రతి గ్రామంలో పరిచయం చేయడం ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసులలో ముందుండి బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేయనున్నట్టు తెలిపారు. ఈ నెల 10 తేదీన జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాజ వర్ధన్, నారాయణ, శివ రాములు, రాములు, గైని రాజు, వియం విట్టల్ అరవింద్, సాయిలు, ఉపాధ్యాయ, విద్యార్థి, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.


అభివాదం చేస్తున్న సంఘం ప్రతినిధులు

100 శాతం ఇంటి పన్నులు వసూలు కావాలి

డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాస్

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూరు మండలంలోని ప్రతి గ్రామంలో 100 శాతం ఇంటి పన్నులు ఈ నెల 15వ తేదీ వరకు వసూలు కావాలని డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం పట్టణ కేంద్రంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని, కార్యదర్శులు సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. గ్రామాలలో నీటిని వృధా చేయకుండా, పంచాయతీ బోర్లలో నీటిని పొదుపుగా వాడుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ ప్రవీణ్ కుమార్, కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

గంగమ్మ వాగు బ్రిడ్జి పనులు పరిశీలన

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలో గంగమ్మ వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి బుధవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, బి ఆర్ ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి చేసిన పోరాట ఫలితమే బ్రిడ్జి నిర్మాణమని, బ్రిడ్జిని నాణ్యతతో, ప్రజలకు త్వరగా అందుబాటులోకి వచ్చేలా కాంట్రాక్టర్లు పనిచేయాలని సూచించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులను సమస్యలపై, పరీక్షల తీరుపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నా రెడ్డి రాజిరెడ్డి, రగోతం రెడ్డి, బండి ప్రవీణ్, కుమ్మరి శంకర్, తదితరులు ఉన్నారు

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో

- ఆటో డ్రైవర్‌కు 10 రోజులు జైలు శిక్ష

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో మద్యం సేవించి ఆటో నడిపి స్థానికులతో గొడవపడిన ఆటో డ్రైవర్‌పై నమోదు చేసి పది రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన వ్యక్తి మంగళవారం రాత్రి గ్రామంలో తాగిన మైకంలో ఆటో నడుపుతూ, గ్రామంలో అల్లరి సృష్టించిన కారణంగా అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా జిల్లా మెజిస్ట్రేట్ 10 రోజులు జైలు శిక్ష విధించినట్టు తెలిపారు.

పునర్జన్మ ప్రసాదించే వైద్య వృత్తి గొప్పది

- ప్రముఖ డెంటిస్ట్ డాక్టర్ నవీన్ బరాడ్



నవతెలంగాణ-ఆర్మూర్

పునర్జన్మ ప్రసాదించే వైద్య వృత్తి గొప్పదని పట్టణానికి చెందిన ప్రముఖ డెంటిస్ట్ దత్త సాయి డెంటల్ హాస్పిటల్ వైద్యులు నవీన్ బరాడు బుధవారం తెలిపారు. డెంటిస్టు డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. తమ హాస్పిటల్‌కు వచ్చే వారి పళ్ల విషయంలో జాగ్రత్తలు చెబుతూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రూట్ కెనాల్ ట్రీట్మెంట్ చేస్తున్నట్టు తెలిపారు. పట్టణంలోని పెర్కిట్ రోడ్డు విజేత అపార్ట్మెంట్ పక్కన గల దత్త సాయి డెంటల్ హాస్పిటల్ నందు నోటి క్యాన్సర్ ప్రత్యేక నిపుణురాలు నిఖిత బరాడు సైతం సేవలు అందిస్తున్నట్టు తెలిపారు.

బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదించాలి

- బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు వల్లెపు ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్

బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని పార్లమెంట్ ఎన్నికల్లో గద్దెదించాలని బీఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు వల్లెపు ఉపేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ రోడ్లు భవనాల అతిథి గృహంలో బీఎల్ఎఫ్ నిజామాబాద్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆధిపత్య కార్పొరేట్ ఆర్థిక విధానాలవల్ల దేశంలో రైతులు, కార్మికులు మహిళలు విద్యార్థులు, ఆదివాసీలు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్న బిజెపి ఫాసిస్టు శక్తులను ప్రతిఘటించాలన్నారు. ఇందుకోసం బహుజన, వామపక్ష పార్టీలు ఎన్నికల్లో ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు ప్రత్యామ్నాయ రాజకీయాలకోసం ప్రజలు ఉద్యమించాలని అన్నారు. కార్యక్రమంలో బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ వనం సుధాకర్, రాష్ట్ర నాయకులు ఎస్. సిద్దిరాములు, సబ్బని లత, మైత్రి రాజశేఖర్,కె.మధు. వడ్ల సాయి కృష్ణ, కె.నగేష్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల్లో 627 మంది గైర్హాజరు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో గణితం 1బి, జువాలజీ, హిస్టరీ పరీక్షల్లో జిల్లాలో ఇద్దరిపై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు కాగా, 627 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారని జిల్లా ఇంటర్ విద్య అధికారి రఘురాజ్ తెలిపారు. నిజామాబాద్‌లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఒక విద్యార్థినీ, వర్ని మోడల్ స్కూల్ కళాశాలలో ఓ విద్యార్థి చీటీలు రాస్తుండగా ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు పట్టుకుని మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేశామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలిపారు. జిల్లాలో 96.4 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. జిల్లాలో జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ, స్క్వాడ్‌ల ఆధ్వర్యంలో 45 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించామని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 7 గురు విద్యార్థులపై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయని జిల్లా ఇంటర్ విద్యా అధికారి రఘురాజ్ తెలిపారు. జిల్లాలో మొత్తం 17,229 మంది విద్యార్థులకు గాను 16,602 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని అన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య మాట్లాడుతూ ఆర్నెళ్లలుగా మధ్యాహ్న భోజన కార్మికులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పిల్లలకు ఉదయం రాగి జావా మధ్యాహ్నం భోజనం వండి పౌష్టికమైన ఆహారాన్ని పెడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం పిల్లల హాజరు శాతాన్ని పెంచి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తున్నారని తెలిపారు. జిల్లాకు రావలసిన సుమారు 10 కోట్లు రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, కార్మికులకు ప్రొసీడింగ్ ఆర్డర్లు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, నిద్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా ఒక విద్యార్థికి 25 రూపాయల స్లాబ్ రేటు ఇవ్వాలని, నిద్యవసర వస్తువులు, వంటగ్యాస్, కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని, కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఏజెన్సీల అక్రమ తొలగింపులు ఆపాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ ఏవో ప్రశాంత్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈనెల 12 వరకు బిల్లులు చెల్లించకుంటే 13 నుండి సమ్మెకు వెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయమ్మ చక్రపాణి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పి నర్సింగరావు, నాయకులు పి. హనుమాన్లు, నాగలక్ష్మి స్రవంతి బాలరాజ్ గంగాధర్ విజయలక్ష్మి నరేష్ మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకుడికి సన్మానం


సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని గుంజీలు గ్రామానికి చెందిన సత శేఖర్ పోటీ పరీక్షల ద్వారం మూడు ఉద్యోగాలు సాధించడంతో ఆయనను గ్రామస్థులు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు చలువ వేసి, పూలమాలతో సన్మానం చేశారు. శేఖర్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో గొప్పు రంజిత్, మాజీ సర్పంచ్ సుధాకర్, రాజు, శ్రీను, గునవర్దన్, హరీష్, ప్రశాంత్, మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం


శ్రమదానంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని దుర్గానగర్ కింది తండా గ్రామంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రెండవ బుధవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ గ్రామంలోని పాఠశాల పరిసరాలను, గ్రామపంచాయతీ పరిధిలోని వీధి బాటలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిని డా. ఎం. సరిత మాట్లాడుతూ గ్రామంలోని యువతకు రక్తదానం యొక్క ప్రాముఖ్యతను వివరించి, ప్రతి ఒక్కరు రక్తదానంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పాఠశాలలోని విద్యార్థులకు వేసవికాలంలో నీటిని పొదుపు చేయడం మొక్కలను కాపాడడం మొదలైన అంశాల పైన అవగాహన కల్పించారు. దుర్గా నగర్ పాఠశాల హెచ్ఎం వెంగమాంబ, ఉపాధ్యాయులు శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ విద్యార్థుల యొక్క సేవా నిరతిని కొనియాడారు. సమాజానికి సేవలు అందించడం విద్యార్థి దశలోనే అత్యున్నత లక్షణమని ప్రశంసించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ మెంబర్స్ డి.సుమలత, పి. శ్వేత, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు నేస్తాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి
- ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి/ముప్కాల్/నిజామాబాద్

అన్నదాతకు ఆలంబనగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి సూచించారు. రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థను అనుసంధానం చేస్తూ 'రైతు నేస్తం' పేరిట రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బుధవారం వర్చువల్ ద్వారా శ్రీకారం చుట్టిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిచ్ పల్లి మండలం మెంట్రాజ్ పల్లి రైతు వేదిక నుండి రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఇతర వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరుల సందేశాలను, ఆదర్శ రైతుల అనుభవాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్థానిక రైతులతో కలిసి తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక తను సాగు రంగానికి అనుసంధానం చేస్తూ, రైతుల సమ స్యలను సత్వరమే పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రైతు నేస్తం కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. తొలివిడ తగా 110 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థను సమకూర్చడం జరిగిందని, దశల వారీగా వచ్చే ఉగాది నాటికి రాష్ట్ర వ్యాప్తంగా గల 2601 రైతు వేదికలకు దీనిని విస్తరించనుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు ప్రతి మంగళ, శుక్రవారం నాడు నిష్ణాతులైన వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులను సంప్రదించి తమ సమస్యలను వారి దృష్టికి తెచ్చి పరిష్కరించుకునే వెసులు బాటు ఏర్పడిందని అన్నారు. ప్రధానంగా పంటల సాగుకు అయ్యే పెట్టుబడిని తగ్గించుకోవడం, నూతన వంగడాల తయారీ, అధిక దిగుబడులను సాధించేందుకు పాటించా ల్సిన పద్ధతులపై సలహాలు, సూచనలు, మెళకువలు తెలు సుకునేందుకు రైతు నేస్తం ఎంతగానో దోహదపడుతుందని సూచించారు. నేటి పరిస్థితుల్లో రైతులు సేంద్రీయ వ్యవసా యం, పంట మార్పిడిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయాల్లో రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నందున వారిని ఆదుకోవాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం అన్ని రకాల పంటలకు పంటల బీమా వర్తింపజేయాలని సాహసోపేత నిర్ణయం తీసుకుందన్నారు. ప్రభుత్వమే పూర్తిగా బీమా ప్రీమియం భరిస్తూ.. వచ్చే వానాకాలం సీజన్ నుండి పంటల బీమా పథకాన్ని అమలు చేయనుం దని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకుని ప్రతి రైతు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు జగన్నాథ చారి, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో రైతులకు మేలు

ముప్కాల్ : ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంపై రైతు లకు అవగాహన కల్పించేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక నూతన విధానాన్ని ఆముల్లోకి తెచ్చిందని మండల వ్యవసాయాధికారి రాజ్‌కుమార్ బుధవారం తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక సభాస్థలిలో వీడియో కాన్ఫరెన్స్‌ను ప్రారంభించారు. ప్రారంభ వేడుకల్లో డీఆర్డీవో నోడల్ అధికారి సాయగౌడ్, భీంగల్ ఏడీఏ మల్లయ్య పాల్గొన్నారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో రైతులు, సొసైటీ ఛైర్మన్లు, డైరెక్టర్లు, రైతు సంఘాల ప్రతినిధులు, మండల ప్రజాప్రతినిధులు సైతం పాల్గొన్నారు. అనంతరం డీఆర్డీవో నోడల్ అధికారి సాయగౌడ్ మాట్లాడుతూ వీడియో కాన్ఫరెన్స్ విధానంతో రైతులు నేరుగా శాస్త్రవేత్తల తో మాట్లాడవచ్చని అన్నారు. వ్యవసాయంలో నూతన ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతుల మధ్య అనుసంధానం చేయడానికి వీడియో కాన్ఫరెన్స్ విధానం చాలా బాగా ఉపయోగపడు తుందన్నా రు. కార్యక్రమంలో డీఆర్డీవో నోడల్ అధికారి సాయగౌడ్, భీంగల్ ఏడీఏ మల్లయ్య, వెటర్నరీ ఏడీ భరత్, వ్యవసాయాధికారులు ఏ.రాజ్ కుమార్, మహేందర్ రెడ్డి, నర్సయ్య, మాలిక్, ఏఈవోలు, మండల ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నాయకులు, సొసైటీ ఛైర్మన్లు, సెక్రటరీలు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

నిజామాబాద్ : రైతులు పండించే పంటలపై రైతులతో జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో ముఖాముఖి మాట్లాడేందుకుగాను వీడియో కాన్ఫరెన్స్ ఎంతో దోహదపడుతుందని జెడ్పి ఉపాధ్యక్షు రాలు రజిత ఎల్లయ్య యాదవ్, ఎంపీపీ కే శ్రీనివాస్ అన్నారు. ఎడపల్లి రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో రాజాగౌడ్, ఎంపీడీవో గోపాలకృష్ణ, పిడి తిరుమల ప్రసాద్, డివిజన్‌లోని ఎడపల్లి, బోధన్, నవీపేట, రెంజల్, కోటగిరి, రుద్రూర్ మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్త రణ అధికారులు, మహిళా రైతులు పాల్గొన్నారు. సుమారు 200 మంది రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారని వ్యవసాయ శాఖ అధికారి సిద్ధి రామేశ్వర్ తెలిపారు.


డిచ్‌పల్లి: వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే


ముప్కాల్‌లో హాజరైన అధికారులు, రైతులు


ఎడపల్లిలో ప్రారంభిస్తున్న జడ్పీ వైస్ చైర్‌పర్సన్, ఎంపీపీ, అధికారులు

ఉత్తమ సేవలందించడమే లక్ష్యం

- బ్యాంక్ ఆఫ్ బరోడా జీఎం

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని కస్టమర్లకు ఉత్తమ సేవలందించడమే లక్ష్యమని బ్యాంక్ ఆఫ్ బరోడా జీఎం, జోనల్ హెడ్ రితేష్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో బ్యాంక్ ఆఫ్ బరోడా నూతన ప్రాంగణం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథి గా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..

1981లో విజయ బ్యాంక్‌గా సిరికొండలో ప్రారంభించి 2020లో దేనా బ్యాంక్ ను కలుపుకుని బ్యాంక్ ఆఫ్ బరోడాగా గవర్నమెంట్ మార్చింద న్నారు. 113కోట్ల లాభాలను ఆర్జిస్తుందని, విదేశాల్లో ఓవర్ సీస్ బ్యాంకుల్లో 100కు పైగా బ్రాంచ్‌లు ఉన్నాయని తెలిపారు. ఎస్‌బిఐ తర్వాత రెండవ అతి పెద్ద బ్యాంక్‌గా నిలిచిందని అన్నారు. ఈ బ్యాంక్ లో తక్కువ రేట్ ఆఫ్ ఇంటరెస్ట్ తో చాలా వరకు రుణాలు ఇస్తున్నామని, సకాలంలో చెల్లించి అధిక రుణ సదుపాయాలు పొందాలని సూచించారు. ఫైనాన్సియల్ సంబంధించిన అన్ని సదుపాయాలు అందిస్తుందని అన్నారు ఎటిఎం కార్డు ఉపయోగించడం వల్ల ఇన్సూరెన్సు కూడా కస్టమర్ లకు ఉపయోగపడుతుందన్నారు కార్యక్రమంలో ఎస్‌డియం గోవింద్ ప్రసాద్ వర్మ, డిప్యూటీ జోనల్ హెడ్ సూర్య ప్రసాద్, సిరికొండ మేనేజర్ జయ ప్రకాష్, రీజనల్ హెడ్ సి వి యస్ చంద్ర శేఖర్, అసిస్టెంట్ మేనేజర్ రాజా శేఖర్, బ్యాంక్ సిబ్బంది, ఐకే పి సిబ్బంది, బీసీ పాయింట్ సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జనరల్ మేనేజర్, జోనల్ హెడ్ రితేష్‌కుమార్

ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి

- సీపీఐ(ఎం) నిజామాబాద్ ఏరియా కమిటీ డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

అర్హులైన పేదలకు, దరఖాస్తుదారులకు ప్రజాపాలన 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని సిపిఎం నిజామాబాద్ ఏరియా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సిపిఎం నిజామాబాద్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవోకు నిజామాబాద్ అర్బన్ ప్రజా సమస్యల మీద వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఏరియా కార్యదర్శి పెద్ది సూరి మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాలుగా నిజామాబాద్ నగరంలో వేలాది కుటుంబాలు నివాస స్థలాలు, ఇండ్లు లేక కిరాయి ఇండ్లలో అనేక ఇబ్బందులు అవమానాలు ఎదుర్కొంటూ జీవితాలను గడుపుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన

డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దరఖాస్తుదారులను ఎంపిక చేసినప్పటికీ పంపిణీ చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. ఆ ఇండ్లు శిథిలావస్థకు చేరుకుని ప్రజాధనం పూర్తిగా దుర్వినియోగం అవుతున్నదని, వేల సంఖ్యలో డబల్ బెడ్రూమ్ ఇల్లు అసంపూర్తిగా వదిలేశారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు స్థలం ఉన్నవారికి నిర్మాణం నిమిత్తం ఐదు లక్షలు ఇస్తామని ప్రకటించిందన్నారు. ఈ హామీలను అమలు చేసే దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేయాలని గత ప్రభుత్వంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లను తక్షణమే ఎంపిక చేసిన ప్రజలకు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఎం నిజామాబాద్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నాగారంలో 15 సంవత్సరాల క్రితం దొడ్డి కొమరయ్య నగర్, అసద్ బాబా నగర్, ఆరు సంవత్సరాల క్రితం బహుజన కాలనీ, గత సంవత్సరం దుబ్బ ప్రాంతంలోని నూతన కలెక్టరేట్ వద్ద భూ పోరాటాలు నిర్వహించి ప్రజలకు నివాసాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ భూముల్లో నివసిస్తున్న ప్రజలకు ఇప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి పట్టాలు అందకపోవడం కారణంగా కొంతమంది భూకబ్జాదారులు ఈ భూ కేంద్రాల్లోకి చొరబడి గత ప్రభుత్వ ప్రజా ప్రతినిధుల అండతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి అక్కడ భూములను సొమ్ము చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అలాంటి వారిపై తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించే విషయంలో ప్రభుత్వం జాప్యం చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కటారి రాములు, బి సుజాత, పి మహేష్, నగర కమిటీ సభ్యులు ఎన్ నర్సయ్య పాల్గొన్నారు.


వినతి పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

మహిళా సంఘ సభ్యులను లక్షాధికారి చేయాలి

- డిపిఎం మారుతి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ప్రతి మహిళ సంఘ సభ్యులను లక్షాధికారుల ను చేయాలని ఐకెపిడీపీ ఎం మారుతి అన్నారు. జక్రాన్‌పల్లి మండలకేంద్రంలోని ఐకెపి కార్యాలయం లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ నిజామాబాద్ ఆధ్వర్యంలో మండలంలోని వివోఏలకు లక్పతి దీధి అంశంపై రెండు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా డిపిఎం మారుతి మాట్లాడుతూ ఒక కుటుంబం ఇతర అనుబంధ జీవ నోపాదుల గురించి ఆలోచిస్తూ అదనపు ఆదాయా న్ని పెంచుకుంటూ అవసరాలను తీర్చుకునే విధం గా మహిళలను తయారు చేయాలన్నారు. కుటుం బంలో పిల్లల చదువు జీవన ప్రమాణాలు ఆర్థిక రక్ష ణ ఆరోగ్య అవసరాలకు సరిపడా ఆదాయం పెంచు కునే విధంగా మహిళలకు సహకారం అందించాల న్నారు. పెరిగిన ఆదాయాలతో ప్రతి మహిళను లక్ప తి దీది ద్వారా ఒక లక్ష రూపాయల జీవనోపాధి పట ిష్ట పరిచే విధంగా ప్రోత్సహించాలన్నారు. ప్రతి మ హిళకు పశుపోషణ వ్యవసాయ, వ్యాపారాలు, క మ్యూనికేషన్ సమస్య పరిష్కారానికి క్లిష్టమైన పరిస్థి తుల్లో ఏవిధంగా ముందుకు వెళ్లాలో మహిళలను చైతన్య పరచాలన్నారు. ప్రతి మహిళకు ప్రతినెల పదివేల రూపాయల ఆదాయం వచ్చే విధంగా సంవత్సరానికి లక్ష రూపాయల ఆదాయం వచ్చే విధంగా మహిళలను ప్రోత్సహిస్తూ వారికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే సబ్సిడీల గురించి తెలియజేస్తూ వారిని లక్ష అధికారులను చేయాలని సూచించారు. ప్రతి గ్రామ సంఘం నుంచి మొదటగా 80 మంది మహిళలను లక్ష అధికారులు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఏపియం రవి మండల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ రవీందర్ రెడ్డి, డిఎంజి జనార్ధన్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, మండల సమైక్య సిబ్బంది, వీవోఏలు పాల్గొన్నారు.

10న జరిగే అర్హత పరీక్ష హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోండి

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర షెడ్యూలు కులాల స్టడీ సర్కిల్ వారు రాష్ట్ర స్థాయి ఉద్యోగ పోటీ పరీక్షలకు గాను నిజామాబాద్ లో తలపెట్టిన ఐదు(05) నెలల ఉచిత శిక్షణ కొరకు ఈనెల 10ను కేర్ డిగ్రీ కళాశాలలో ఉదయం 11.00గం.ల నుండి మధ్యాహ్నం 1.00గం. వరకు నిర్వహింపబడే అర్హత ప్రవేశ పరీక్ష నిమిత్తమై హాల్ టికెట్లను ఈనెల 7నుండి www.tsstudycircle.co.in వెబ్ సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని బి.శశికళ షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి, ఇన్‌ఛార్జ్ డైరెక్టర్ రాజగంగారం లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు హజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఆధార్ కార్డు తీసుకొని పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని సూచించారు.

ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష

- మద్యం సేవించి వాహనం నడిపినందుకు
- ట్రాఫిక్ ఏసిపి నారాయణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి బుధవారం ఆరుగురికి వి. వెంకటనారాయణ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం మార్నింగ్ కోర్టులో కోర్ట్ కానిస్టేబుల్ మాన్సింగ్ వారిని కోర్టులో హాజరుపరిచినట్టు నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి నారాయణ బుధవారం తెలిపారు. మెజిస్ట్రేట్ 6100 రూపాయల జరిమానా విధించగా అందులో ఒకరు నిజామాబాద్ జిల్లా కాలూరు గ్రామానికి చెందిన వెంకట రమణకు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

కెంపు భూమయ్యని పరామర్శించిన బాజిరెడ్డి జగన్

నవతెలంగాణ-మోపాల్

మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కెంపు భూమయ్య తల్లి ఇటీవల కాలంలో మృతి చెందాడు. రూరల్ నియోజకవర్గ యువ నాయకుడు, ధర్పల్లి జెడ్పిటిసి బాజీ రెడ్డి జగన్ బుధవారం వారి ఇంటికి వెళ్లి కెంపు భూమయ్యను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జెడ్పిటిసి కమలా నరేష్, ఎంపీపీ లత కన్నీరామ్, ఎంపీటీసీ ముత్తెన్న, సాయి రెడ్డి, మోచ్చ శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఐమాక్స్ లైట్లు ఏర్పాటు

- సమస్యను తీర్చిన ప్రత్యేకాధికారి, జీపీ సెక్రెటరీ


వెలుగుతున్న ఐమాక్స్ లైట్లు

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని తనకుర్తి గ్రామంలోని హనుమాన్ టెంపుల్ దగ్గర గత ఆరు నెలల నుండి ఐమాక్స్ లైట్స్ పాడైపోయి రాత్రి సమయంలో అటు సైడ్ నుండి వెళ్లాలంటే ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు. అప్పుడున్న ప్రజాప్రతినిధికి చాలా సార్లు గ్రామ ప్రజలు విన్నవించిన కూడా ఎటువంటి ప్రయోజనం జరగలేదు. తర్వాత వచ్చిన స్పెషల్ ఆఫీసర్ వినయ్ సహకారంతో గ్రామపంచాయతీ సెక్రటరీ ధీరజ్ ఏడు వేల రూపాయల ఖర్చుతో లైట్స్ పెట్టించి సమస్యను తీర్చారు. ప్రజలు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
కామారెడ్డి
గురువారం | మార్చి 07, 2024 | www.navatelangana.com

డీఎస్పీకి సన్మానం



నవతెలంగాణ-జుక్కల్

ఇటీవలే నూతనంగా పదవి బాద్యతలు చేపట్టిన బాన్సువాడ డీఎస్పీ సత్యనారాయణను జుక్కల్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ అస్పత్ వార్ వినోద్ కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ సత్యనారా యణ మాట్లాడుతూ.. డివిజన్ పరిదిలో ప్రదానంగా శాంతిభద్రతలకు ప్రాముఖ్యత నిస్తూ చట్టవ్యతిరేక కర్యకలాపాలను అడ్డుకట్ట వేసి కఠిన చర్యలు ఉంటాయని, అక్రమ ఇసుక రవాణా, మత్తు పదార్థాల తరలింపు నియంత్రణ చేపడుతామని, ప్రజలు సమస్యలను నేరుగా వచ్చి పోలీస్టేషన్‌లలో ఫిర్యాదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ ప్రారంభం



నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని లొంగన్ గ్రామంలో జహిరాబాద్ ఎంపి బిబి పాటీల్ ఎంపిల్యాడ్ నిధులతో బసవేశ్వర్ విగ్రహం కూడలి వద్ద హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేసి బుధవారం స్థానిక వీరశైవ లింగాయత్ నాయకులు నాగలగిద్దే సదుపటేల్, ఖౌరే ప్రకాష్, రామ్‌నాథ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లింగాయత్ సమాజ్ నాయకులు సదుపటేల్ మాట్లాడుతూ.. రూ.1లక్ష 25వేల వ్యయంతో ఎంపి ల్యాడ్ నిధులు మంజూరైనాయని తెలిపారు. హైమాస్ లైట్ ఏర్పాటుతో గ్రామంలో వెలుగులు నింపినాయని, రాత్రీపూట గ్రామంలో వెలుతురుతో వాడలన్ని కన్పిస్తున్నాయని, చీకటీ అనే సమస్య ఉండదని వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ నాగలగిద్దే ఉషారాణీ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధిష్టానం మేల్కోవాలి

- నియోజకవర్గం మీటింగ్ ఏర్పాటు చేయండి

నవతెలంగాణ-కామారెడ్డి

బీఆర్ఎస్ అధిష్టానం ఇకనైనా మేల్కొని నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ తొలి ఉద్యమకారుడు రమేష్ గుప్తా కోరారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కామారెడ్డిలో కేసీఆర్ ఓడిపోవడానికి కారణం కోర్ కమిటీ సభ్యులే అని ఆరోపించారు. కామారెడ్డి నియోజకవర్గంలో గత నెల 17న కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా కామారెడ్డి గంజ్ ఆవరణలో బిఆర్ఎస్ నియోజకవర్గం ప్రజల సాక్షిగా ఆ వారం రోజులలో కేటీఆర్ ఆధ్వర్యంలో నియోజకవర్గం సమీక్ష సమావేశం ఉంటుందని ప్రకటించి విస్మరించారని అన్నారు. కేసీఆర్ ఓడిపోవడానికి ఇక్కడి కోర్ కమిటీ సభ్యులే బాధ్యులని, ఇక్కడ అన్ని తామే అన్నట్టు వ్యవహారం నడిపిన వారిని అడిగితె కేటీఆర్ ఇంచార్జి ఆయన మీటింగ్ పెట్టాలని సమాధానం దాటవేస్తున్నారని అన్నారు. గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు ఇక్కడి వ్యవహారం కొనసాగుతుందని, కెసిఆర్ ఇక్కడ గెలిస్తే తమ ఆటలు సాగవు, కామారెడ్డికి ప్రత్యేక అధికారి వచ్చి అతని కనుసన్నల్లో పాలన కొనసాగుతుందని అందరు కలిసి కేసీఆర్‌ను ఓడించారని ఆరోపించారు. నియోజకవర్గం ప్రజల కోరిక మేరకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేయకపోతే బిఆర్ఎస్ మొత్తం కాళీ అవుతుందనీ, కావున వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతున్నట్టు తెలిపారు.

ఆస్పత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

- శానిటేషన్ పనులను ఏజెన్సీ ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శానిటేషన్ సిబ్బంది నిత్యం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడానికి కృషి చేయాలని సూచించారు. ఆస్పత్రిలోని వివిధ వార్డులను పరిశీలించారు. రోగులు వ్యర్థ పదార్థాలను చెత్త డబ్బాలోనే వేయాలని రోగుల అటెండర్లకు సూచించారు. శానిటేషన్ ఏజెన్సీ పనులను ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని అధికారులకు ఆదేశించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆర్ఓ ప్లాంట్ నుంచి వచ్చే వృథా నీటిని ఇతర పనులకు వినియోగించాలన్నారు. కొత్త గదుల నిర్మాణం వద్ద ఉన్న ఇసుక, కంకరను తొలగించి రోడ్డును లెవెల్ చేయాలని పేర్కొన్నారు. పనికిరాని వస్తువులను తీసివేయాలని సూచించారు.



మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్

మార్చురిగదిని పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం రాజీవ్ నగర్‌లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న మందుల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ బన్సీలాల్, ఆర్ఎంఓ శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీని ఓడించడమే లక్ష్యం

- గడ్డం సంపత్

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణలో బీజేపీని ఓడిస్తామని తెలంగాణ దళిత విద్యార్థి ఉద్యమ నాయకుడు గడ్డం సంపత్ అన్నారు. అయోధ్య రామ మందిరం లాంటి అద్భుత ఆవిష్కరణలు చేస్తున్నా మోడీ సామాన్య ప్రజల బతుకులు మార్చలేకపోతున్నారన్నారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ ప్రభుత్వాలను పడగొట్టడం సిగ్గు చేటన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపై విపరీతమైన దాడులు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీనీ ఓడించడమే లక్ష్యమన్నారు. సంపన్నులకు పెద్ద పీఠ వేస్తూ, సామాన్యులను పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఖచ్చితంగా బీజేపీని ఓడించడమే లక్ష్యమని తెలిపారు. బీజేపీ సంపన్నుల పార్టీ అన్న సంగతి అందరికీ అర్థమయ్యేలా వివరిస్తామన్నారు. కార్పోరేట్లకు అండగా నిలుస్తూ సామాన్యులను తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తున్న బీజేపీకి పార్లమెంటు ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెబుతామన్నారు. గ్రామగ్రామాన బీజేపీ అవలంభిస్తున్న దళిత వ్యతిరేక విధానాలను వివరిస్తామని పేర్కొన్నారు. రైతుల పట్ల వ్యవహరిస్తున్న కర్కషత్వాన్ని తెలియజేసి బీజేపీకి తగిన బుద్ధి చెబుతామన్నారు.

వాడిలో ఘనంగా స్వయంపాలన దినోత్సవం



ఉపద్యాయులతో విద్యార్థులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని వాడి గ్రామంలో ఎంపీ యూపీఎస్ పాఠశాల విద్యార్థులు బుధవారం స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఏడవ తరగతి విద్యార్థులు తోటి విద్యార్థులతో పాటు ఇతర తరగతుల విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ఎంత కఠినంగా ఉంటుందో వారు వివరించారు. తాము ఉపాధ్యాయులుగా మారి విద్యాబోధన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రధానోపాధ్యాయులుగా పి.రాకేష్, పీటీగా వంశీధర్, ఉపాధ్యాయులుగా అరవింద్, శ్రీనాథ్, రోహిత్, యాదగిరి, అశ్విని, విశాల్, నందిత, భవాని, రాజేష్ ఉపాధ్యాయులుగా మారి విద్యాబోధన చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, ఉపాధ్యాయులు శ్వేతా, స్రవంతి, రమనీ, స్రవంతి, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



నవతెలంగాణ-కామారెడ్డి

మంజీరా డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉదయం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. మంజీరా కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల చేత 20 యూనిట్ల రక్తాన్ని సేకరించి, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి అందించమని రోటరీ అధ్యక్షులు పోలబోయిన సత్యం అన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రక్తదానం చేయడం వలన ఆపదలోవున్న వారి ప్రాణాలు కాపాడవచ్చునని, రక్తదానం వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం కావని, మన శరీరం నూతన రక్తాన్ని తయారు చేసుకుంటుందని, నూతన రక్తం వలన మనం ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి పి.రాజనర్సింహారెడ్డి, కోశాధికారి, తోర్నాల సుధాకర్, ఫౌండేషన్ చైర్మన్ నంగునూరి కాశీనాథం, పాస్ట్ ప్రెసిడెంట్లు ధనుంజయ, నాగభూషణం, సభ్యులు మరకంటి కృష్ణమూర్తి, గంగారెడ్డి, కైలాస చంద్రశేఖర్, కళాశాల కరస్పాండెంట్ గురువేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ కొడిప్యాక సత్యనారాయణ, విజయ్ కుమార్, డాక్టర్ శ్రీదేవి, ఆసుపత్రి సిబ్బంది, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు



బోరు వేసిన దృశ్యం

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని మాదాపూర్ జీపీలో గ్రామ ప్రజలకు ఎండకాలంలో నీటీ ఎద్దడి నివారించేందుకు జీపీ కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ జల్దేవార్ దినేష్ సహకారంతో నూతనంగా బోరుబావి వేసిన దానీలో ఎంపిటిసి నిధులతో మొటారును బిగించి నీటి సమస్యను పరిష్కరించినట్టు జీపీ కార్యదర్శి, గ్రామ ప్రత్యేక అధికారి గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా జీపీ కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ.. ఎంపిటీసి నిధులు రూ.1లక్ష 25వేల వ్యయంతో బోరు, మొటారు ఏర్పాటు చేశారని, గ్రామంలో ప్రజా సమస్యలను ఎప్పడికప్పుడు తన దృష్టికి వచ్చినవి పరిష్కరించడం, గ్రామ పరిశుభ్రతతో పాటు ఇతర కార్యక్రమాలైన హరితహారం, నర్సరీ, డంపింగ్ యార్డు, త్రాగు నీరు, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేవిధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి గోపాల్, మాజీ సర్పంచ్ జే.దినేష్, గ్రామపార్టీ బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వైద్య పరీక్షలు



దివ్యాంగులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలోని భవిత దివ్యాంగులకు ప్రత్యేక పాఠశాలలో బుధవారం శారీరక నరాల బలహీనతతో బాధపడుతున్న పిల్లలకు డాక్టర్ సారిక వ్యాయామం చేయించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం తల్లిదండ్రులు వ్యాయామం చేయించాలని రిసోర్స్ టీచర్లు పెంటయ్య, సాయన్నలు తెలిపారు. ఈ పరీక్షల్లో మొత్తం ఏడుగురు విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

అన్ని పథకాలూ అమలు చేస్తాం

నవతెలంగాణ-నిజాంసాగర్

నిజాంసాగర్ మండలంలోని సుల్తాన్ నగర్ గ్రామంలో బుధవారం మాజీ జెడ్పిటిసి చీకోటి జయ ప్రదీప్ సిసి రోడ్డు నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.ఐదు లక్షల నిధులతో పనులు ప్రారంభించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నిరుపేద ప్రజలకు ఎప్పుడు కూడా అండగా ఉంటుందని అన్నారు. ఎలక్షన్ ముందు ఏవైతే పథకాలను ప్రకటించామో అన్ని పథకాలను కూడా అమలు చేస్తున్నట్టు తెలిపారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు నియోజకవర్గ అభివృద్ధి కోస నిరంతరం శ్రమించడమే కాకుండా దశల వారీగా ఆయా శాఖలతో సమీక్ష సమావేశాలు నిర్వహించి. గ్రామాల వారీగా



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న జడ్పిటిసి

సమస్యలు తెలుసుకుంటు అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. మండలంలోని పలు గ్రామాలలో సిసి రోడ్డు పనులకు ముందుగా శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యేతో మండల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. సుల్తాన్ నగర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులు పూర్తయితే చాలావరకు సమస్య తీరుతుందని విడతల వారీగా మండలంలోని ప్రతి గ్రామంలో సిసి రోడ్డు పూర్తి చేసుకుని మట్టి రోడ్డు లేకుండా తయారు చేసుకుందామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు మల్లయ్య గారి ఆకాష్, వడ్డేపల్లి మాజీ సర్పంచ్ సంధ్యా పండరి,నాయకులు షేక్ జమాల్, కూర్మ సాయిలు, వడ్ల బ్రహ్మం,షేక్ అహ్మద్,హుసేని, సుధా, రాము రాథోడ్, చాంద్ పాషా, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాపాలన సేవ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నిజాంసాగర్

మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన సేవ కేంద్రం ఏర్పాటు చేసినట్టు ఎంపీడీవో గంగాధర్ తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి, గృహజ్యోతి పథకంలోని తప్పుల సమస్యల పరిష్కారానికి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని ప్రజాపాలన సేవ కేంద్రం వద్ద పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు. ఇట్టి అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ తురబులు హాక్ తదితరులు పాల్గొన్నారు.

నెరల్‌తండాలో వైద్య శిబిరం

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని నెరల్ తండాలో పయనీర్ కంపెనీ సహకారంతో శ్రీ సాయి హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో గాంధారి మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, నెరల్ మాజీసర్పంచ్ కమొది బాయి చందా నాయక్, మాజీ ఉపసర్పంచ్ నర్సింగ్, సొసైటీ డైరెక్టర్ నెహ్రూ. మాజీ ఎంపీపీ దశరథ్ నాయక్, వైస్ ఎంపీపీ బజన్‌లాల్, డాక్టర్లు జయప్రకాష్, కల్పన, పయనీర్ అధికారి సాయి అపర్ణ, శ్రీ సాయి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

సమాజంలో మహిళల పాత్ర గొప్పది

నవతెలంగాణ-దోమకొండ

సమాజంలో స్త్రీ పురుషులు ఇద్దరూ సమానమేనని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. బుధవారం దోమకొండ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు బుధవారం నిర్వహించారు. సందర్భంగా ఎంపీడీఓ రమేష్, జడ్పిటిసి మాట్లాడుతూ మహిళా లు అన్ని రంగాలలో ప్రస్తుతం పోటీ పడుతున్నారని, కుటుంబం లో స్త్రీ పురుషులు అనే తేడా లేకుండా మహిళలను చూడాలన్నారు. ప్రస్తుతం పిల్లలకు చిన్నప్పటినుండి మంచి నడవడికను నేర్పించాలన్నారు. మహిళలు అందరినీ తల్లి సోదరి భావం తో భావించాలని యువత చెడుదారులకు వెళ్లకుండా మహిళలను గౌరవించాలని కోరారు. కార్యక్రమంలో సఖి కేంద్రం జిల్లా అధికారిని భారతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల, ఏపీవో రజిని, ఏపీఎం రాజు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రధానమంత్రిని కలిసిన ఎంపిటీసీ

నవతెలంగాణ-సదాశివనగర్

మండలం లోని ధర్మారావు పేట ఎం.పి.టి.సి మహిపాల్ యాదవ్ ప్రధాన మంత్రి నరేంద్రమోడిని మంగళవారం రంగారెడ్డి జిల్లాలో కలిసి కృతజ్ఞతలు తెలిపినట్టు బుధవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరెంద్రమోడీని కలిసి నందుకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.



రాఘవపల్లిలో నర్సరీ పరిశీలన



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీవో శ్రీనివాస్

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని రాఘవపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని బుధవారం ఎంపీవో శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో పెంచుతున్న మొక్కల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొక్కలు వాడిపోకుండా చూడాలని సంబంధిత అధికారులను ఎంపీవో ఆదేశించారు.

రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు, రైతులు

నవతెలంగాణ-మద్నూర్

రైతువేదిక యందు బుధవారం రైతు నేస్తం కార్యక్రమం (వీడియో కాన్ఫరెన్స్ దృశ్య శ్రవణ విధానం ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక విధానం)పై అవగాహన ప్రారంభోత్సవ కార్యక్రమం హైదరాబాద్ నుంచి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద ఇంచార్జి ఏడిఏ కిషన్, మండల వ్యవసాయ అధికారి రాజు, పిఏసిఎస్ చైర్మన్, శ్రీనివాస్ పటేల్, వైస్‌చైర్మన్, ఆత్మ కమిటీ చైర్మన్ కొండ గంగాధర్, ఎఫ్‌పిఓ చైర్మన్ చాట్ల గోపాల్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, ఆయా గ్రామాల రైతులు, రైతువేదిక ఏఈఓ ప్రియాంక, ఆయా క్లస్టర్ రైతువేదికల ఏఈఓలు సతీష్, అనిల్, నందేవ్, బజాన్న, గజనన్, సంయుక్త, రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విజయవంతం చేసిన ప్రజప్రతినిధులకు, పత్రిక, మీడియా మిత్రులకు, అధికారులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

సీసీ రోడ్డునిర్మాణానికి నిధులు మంజూరు



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని అంతాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణం కోసం గ్రామస్తుల విన్నపాన్ని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మికాంతారావు విన్నవించుకొని సీసీ రోడ్డు నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు అభినందనలు తెలియజేశారు. సిసి రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి. పనులను ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దత్తు, గ్రామ పెద్దలు శంకర్ పటేల్, గ్రామ యూత్ అధ్యక్షులు అంకుష్, కాంగ్రెస్ కార్యకర్తలు అబిత్ సంజు, జయవంతు బాలాజీ, గ్రామస్తులు పరిశీలించారు. ఆలయం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణంతో ఎంతో అభివృద్ధి కనిపించడం పట్ల గ్రామస్తులంతా ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

ప్రజలకు గృహజ్యోతి పథకం అమలు

నవతెలంగాణ-మద్నూర్

కాంగ్రెస్ పార్టీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని వాటిలో ఒకటైన గృహజ్యోతి పథకం అమలు చేసి ప్రజలకు ఉచిత కరెంటు పథకం అమలు చేయడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదని హామీలు నెరవేరుస్తూ ప్రజా సంక్షేమం అమలుపరుస్తుందని ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు బస్వంత్ పటేల్ సాంగు పటేల్ హనుమంతరావు దేశాయ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పకుండా నెరవేర్చడం గృహజ్యోతి వినియోగదారులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అభినందిస్తున్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఇస్సన్నపల్లి గ్రామ మాజీ సర్పంచ్ భర్త కందూరి లింబాద్రి, మాజీ ఉప సర్పంచ్ బంటు రాజేందర్, జెసిబి శేఖర్, ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు కల్వకుంట్ల మదన్ మోహన్ రావు సమక్షంలో బుధవారం కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు బైరయ్య లింగపురం బాలయ్య, తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని లింగంపల్లి గ్రామంలో బుధవారం అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపిపి గైని అనుసూయ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభించడంతో పరిసర ప్రాంతాల వారికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. వైస్ ఎంపిపి గాదా రి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటిసి కమిలి నర్సి ంలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, తాజా మాజీ సర్పంచ్ గుండెల్లి సాయిలు, ఉపస ర్పంచ్ దామోదర్ రావు, సూపర్ వైజర్ పద్మ రాజు, సుదాకర్ రావు, భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి

మద్దికుంట జాతరకు ఆహ్వానం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని మద్దికుంట శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని, ఉత్సవాలకు ఆహ్వానిస్తూ బుధవారం మాజీ విప్ గంప గోవర్ధన్‌కు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నయీమ్‌కు ఆహ్వాన పత్రికను ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ కలిసి అందజేశారు. అందజేసిన వారిలో ఎంపీపీ దశరథ్‌రెడ్డి, ఎంపీటీసీ రాజేందర్, మాజీ సర్పంచ్ బొమ్మిడి రామ్‌రెడ్డి, నాయకులు తోటరాజు, తోటలింగం, బండి ప్రవీణ్, రాతులరెడ్డి, సాకలి నారాయణ, దులూరి బాలయ్య తదితరులు ఉన్నారు.



ఆహ్వాన పత్రిక అందజేత

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన



మాట్లాడుతున్న దృశ్యం

నవతెలంగాణ-రెంజల్

భారత ప్రధాని నరేంద్ర మోడీ మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపట్టారని ఎంపీపీ రజనీకిషోర్ జడ్పిటిసి మేక విజయ సంతోష్ స్పష్టం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన మహిళల అభివృద్ధి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. స్వయం సహాయక సభ్యుల బృందాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం 5 ఏళ్లలో 6.382 కోట్ల రూపాయల పంపిణీ చేసిందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద సుమారు 7కోట్ల మందికి సొంత ఇంటి సహకారం చేశారని వారు పేర్కొన్నారు. ప్రతి పేదింటికి 5 కిలోల రేషన్ బియ్యం ఇవ్వాలని తలంపుతో మరో 5 ఏళ్ల పాటు పొడిగించారన్నారు. కేంద్ర క్యాబినెట్లో 11 మంది మహిళలకు చోటు ఇచ్చారని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడమే మోడీజీ ప్రధాన లక్ష్యం అని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు క్యాతం యోగేష్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, బిజెపి మండల అధ్యక్షులు గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శులు ఎల్పీ పోచయ్య, ఈర్ల రాజు, మహిళలు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని జాగిర్యాల్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని కార్యకర్తలు తెలిపారు. మహిళల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అందరి మన్ననలు పొందిన కాంగ్రెస్ పార్టీకి సీఎం రేవంత్ రెడ్డికి గ్రామ మహిళా సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యకర్తలు తలారి గంగాధర్, చిన్నారెడ్డి, అప్పల రాజేశ్వర్, రాకేష్, గోపి, విక్రమ్, రాజేశ్వర్, గ్రామప్రజలు పాల్గొన్నారు

ప్రజ్ఞ విద్యా సంస్థల చైర్మన్

దొండి గంగా మోహన్‌కు నివాళులు

నవతెలంగాణ-ఆర్మూర్



విద్యాసంస్థల చైర్మన్ ప్రజ్ఞ గంగామోహన్ 2వ వర్ధంతి సందర్భంగా ప్రజ్ఞ ఐఐటీ స్కూల్‌లో బుధవారం డైరెక్టర్ ప్రజ్ఞ వంశీ రోమా ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన గంగా మోహన్ కృషి మర్చిపోలేదు అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు మౌనం పాటించారు.

సమస్యలపై నిర్విరామ పోరాటం చేస్తా

- బిఎస్‌పి జిల్లా అధ్యక్షురాలు అరుణ జ్యోతి

నవతెలంగాణ-ఆర్మూర్



సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్విరామ పోరాటం చేస్తానని బీఎస్పీ జిల్లా నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన కూరపాటి అరుణ జ్యోతి అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశానుసారం తనను నియమించినందుకు బుధవారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కన్వీనర్ పిప్పర లావణ్య తదితరులను సన్మానించారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని మామిడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు గంగారం, ఉపాధ్యాయులు జ్యోతి రాణి, శ్రీనివాస్ గౌడ్, వెంకటరమణ, మాధవి లతను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు మోతే మోహన్, విట్టల్, శోభ, విజయ జ్యోతి, శారద, సంగీత, లావణ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు రంగోలి, వ్యాస రచన పోటీలు



వ్యాస రచన పోటీలో పాల్గొన్న చిన్నారులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కూనేపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి బుధవారం సందర్శించారు. అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు ఎల్కేజీ, యూకేజీ, బోధన విధానాన్ని ఆమె పరిశీలించారు. పిల్లల ఎత్తు, బరువులు కొలిసి వారికి పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఆమె అంగన్వాడి టీచర్లను ఆదేశించారు. మహిళా సాధికారతపై చిన్నారులకు వ్యాసరచన పోటీలు, వారి తల్లులకు రంగోలి పోటీలను నిర్వహించి బహుమతులను అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు. పరిసరాల పరిశుభ్రతపై తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు, పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనలను, ప్రాచీన కావ్యాల వ్యాఖ్యానాలు భావితరాలకు అందించాలి

- తెలుగు శాస్త్ర కావ్యాలపై సదస్సు
- భావితరాల పరిశోధనకు దారులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ తెలుగు అధ్యయన శాఖ, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం నెల్లూరు, భారతీయ భాషా సంస్థ మైసూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కరిమిండ్ల లావణ్య కన్వీనర్ "తెలుగు ప్రాచీన శాస్త్ర కావ్యాలు, లక్షణ గ్రంథాలు- సమాలోచన" అనే అంశంపై రెండవ రోజు జాతీయ సదస్సులో భాగంగా బుధవారం సభాధ్యక్షులుగా ప్రొఫెసర్ పి. కనకయ్య ప్రసంగంతో సభ ప్రారంభమైంది. బుధవారం మొదటి సమావేశంలో సదస్సు కన్వీనర్, మానవీయ శాస్త్రాల పీఠాధిపతి ఆచార్య కరిమిండ్ల లావణ్య శాస్త్ర కావ్యాలు - రాజనీతి శాస్త్రం అనే అంశంపై మాట్లాడుతూ.. కావ్యాలలో రాజనీతి అంశాలు ఎలా ప్రస్తావించబడాయో తెలిపారు. రాజుకు ఉండాల్సిన లక్షణాలను కూడా కావ్యాల్లో ఎలా చెప్పబడ్డాయో వివరించారు. రాజులు పోయినా - రాజ్యాలు పోయినా రాజనీతి మాత్రం నిలిచే ఉంటుందన్నారు.

శాస్త్ర కావ్యాలు - వేదాంతం - విశిష్టాద్వైతం అనే అంశంపై తెలుగు అధ్యయన శాఖ అధ్యక్షులు సిహెచ్. లక్ష్మణ చక్రవర్తి ప్రసంగించారు.

ప్రాచీన కావ్యాలలో చాలా చోట్ల అద్వైత సిద్ధాంతం ప్రస్తావనలు ఉన్నాయన్నారు. ఆగమ శాస్త్రం విశిష్టాద్వైతానికి పునాది అన్నారు. మహాభారతం నుండి దక్షిణాంధ్ర యుగం వరకు కూడా చాలా కావ్యాలలో విశిష్టాద్వైత ఛాయలు కనిపిస్తున్నాయన్నారు. శాస్త్ర కావ్యాలు - స్వర్ణ శాస్త్రం అనే అంశంపై డా. నెమ్మికంటి సంధ్యారాణి ప్రసంగిస్తూ మహా భారతం, రామాయణం వంటి ఇతిహాసాలలో, ఆంధ్ర మహా భాగవతం వంటి పురాణాల్లో, మనుచరిత్ర మొదలైన ప్రబంధాలలో అలంకరణకు, స్వర్ణానికి ఇచ్చిన ప్రాధాన్యాన్ని వివరించారు.

శాస్త్ర కావ్యాలు - గణిత శాస్త్రం అనే అంశంపై డా. రాజిరెడ్డి మహేందర్ రెడ్డి ప్రసంగించారు. పావులూరి మల్లన రచించిన పావులూరి గణితంలో గణిత శాస్త్ర అంశాలను వివరించారు. 700 ఏళ్ల క్రితమే తెలంగాణ ప్రాంతంలో అక్షాంశ రేఖాంశాల ప్రస్తావన ఉందన్నారు. ఇప్పటి వరకు కూడా పావులూరి మల్లన సార సంగ్రహ గణితం ముద్రించకపోవడం బాధాకరం అన్నారు.ఈ మూడవ సమావేశంలో ఇంకా కళ్యాడపు రమేష్, రాధా సారంగపాణి, విజయ్ పాప్లోత్, మృదుల నందవరం తదితరులు పాల్గొన్నారు. ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన డా. పమ్మి సత్యనారాయణ శాస్త్రి గారు ఆయుర్వేద శాస్త్రంలోని మౌలిక అంశాలను వివరించారు. అదేవిధంగా ఆయుర్వేద పద్య గ్రంథావళి సూచి తయ్యారు చేయాలని, ఆయుర్వేద శాస్త్రంలో జరగాల్సిన కృషిని తెలియజేశారు. ఆయుర్వేద విద్యలో ఇంకా పరిశోధనలు జరగాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ముగింపు సమావేశంలో ఆత్మీయ అతిథిగా విచ్చేసినటువంటి తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. యాదగిరి మాట్లాడుతూ తెలుగు శాస్త్ర కావ్యాలపై రెండు రోజుల పాటు జరిగిన చర్చ భావి తరాల పరిశోధకులకు వస్తువవుతుందని తెలిపారు. తెలుగు శాస్త్ర కావ్యాల్లో చెప్పబడిన వివిధ అంశాలను సహేతుకంగా నిరూపించడం ద్వారా వాటి ప్రామాణికతను పెంచవచ్చని తెలిపారు.ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం మొత్తం తెలుగు జాతికి సంబంధించిందని ప్రాంతీయ భేదం లేకుండా ప్రతి తెలుగు భాషా పరిశోధకుడు కూడా విశిష్ట అధ్యయన కేంద్రానికి తమ సహకారాన్ని అందించి, భావితరాల వారికి ఈ తరం పరిశోధనలను, ప్రాచీన కావ్యాల వ్యాఖ్యానాలు అందించాలి అన్నారు. కరిమిండ్ల లావణ్య సదస్సు నివేదికను, సదస్సు లక్ష్యాలను తెలిపారు.



బాల్య వివాహాలు చేయడం చట్ట విరుద్ధం

- అవసరమైతే కేసులు నమోదు

నవతెలంగాణ-నిజామాబాద్

బాల్య వివాహాలు చేయడం చట్ట విరుద్ధమని, అందుకు బాల్య వివాహాలు చేసిన వారిపై చర్యలు తీసుకోబడతాయని, యువతి యువకులకు 18, 21 సంవత్సరాలు నిండి ఉండాలని జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్ అన్నారు. ఓరియంటేషన్, బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని ఐసిడిఎస్ బోధన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బుధవారం ఎడపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆ శాఖ అధికారులు అంగన్వాడి ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కే శ్రీనివాస్ మాట్లాడారు. అంగన్వాడి కేంద్రాలను ఉపాధ్యాయులు అంకితభావంతో కొనసాగించాలన్నారు.. కేంద్రాలకు వచ్చే చిన్నారి బాల బాలికలకు పౌష్టిక ఆహార పదార్థాలను అందించాలన్నారు. గర్భిణీ బాలింతల పట్ల వాకాప్ చేయాలన్నారు. చిన్నారులకు ఆరోగ్య పరీక్షలను చేయించాలని సూచించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయులకు, ఐసిడిఎస్ శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు జ్ఞాపికలందించి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ బోధన్ ప్రాజెక్ట్ సిడిపిఓ జానకి, ఎడపల్లి మండల పర్యవేక్షకురాలు విజయ రాణి, ఎంపీడీవో గోపాలకృష్ణ, తహసిల్దార్ ధన్వాల్, ఆయా గ్రామాల అంగన్వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రజిత

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

నవ తెలంగాణ-జక్రాన్‌పల్లి

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందినట్లు ఎస్ఐ తిరుపతి బుధవారం తెలిపారు. మంగళవారం రాత్రి 11గంటల సమయంలో నందిపేట్ మండలం నూత్‌పల్లి గ్రామానికి చెందిన కానూరి గంగాధర్(35) జక్రాన్ పల్లి మండలం అర్గుల్ గ్రామ శివారులో జాతీయ రహదారి 44పైన శ్రీదేవి కోల్డ్ స్టోరేజి సమీపంలో గుర్తు తెలియని కార్ ఢీకొంది. ఈప్రమాదంలో తలకు, కాళ్ళు చేతులకు తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే మృతిచెందాడు. భార్య కానూరి స్వాతి ఇచిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు

విద్యుత్ లైన్‌మెన్‌లకు సన్మానం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని విద్యుత్ లైన్‌మెన్‌లకు లైన్‌మెన్ దివాస్ సందర్భంగా ఏడిఈ కిరణ్ చైతన్య, ఏఈ సంకీర్త ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీరింగ్ శ్రీనివాస్, ఎల్ ఐ బాలరాజ్, భాను ప్రసాద్, లైన్ మెన్ మాణిక్యం, వెంకటస్వామి, రవీంద్ర, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ సాధనకు పోరాడుతాం

- రజక ఎస్సీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చిన్నొల్ల భాస్కర్ నియామకం



నియామక పత్రాన్ని అందజేస్తున్న గోపి

నవతెలంగాణ-గాంధారి

కామారెడ్డి జిల్లా తెలంగాణ రజక ఎస్సీ రిజర్వేషన్ సాధన సమితి సమావేశం బుధవారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు జువ్వాడి శ్రీకాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో గాంధారి మండలం మాతుసంగెం గ్రామానికి చెందిన చిన్నొల్ల బాస్కర్‌ను సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు గోపి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిన్నొల్ల బాస్కర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతలను జాతి అభివృద్ధి కోసం ఎస్సీ రిజర్వేషన్ కోసం హక్కుల కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పనిచేస్తానని తెలిపారు.

ముఖ్యమంత్రిని కలిసిన నియోజకవర్గ నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని హైదరాబాదులోని నివాసం లో బాల్కొండ ఇంచార్జి సునీల్ రెడ్డితో కలిసి నియోజకవర్గం ఇంచార్జి వినయ్ రెడ్డి బుధవారం కలిశారు. పట్టణం అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరారు.



విజయం కోసం పట్టుదలతో శ్రమించాలి



విద్యార్థులకు ప్యాడ్స్ అందజేత

నవతెలంగాణ-కామారెడ్డి డెస్క్

విజయం కోసం పట్టుదలతో శ్రమించాలని హెల్పింగ్ బ్రిడ్జి ఫర్ ఎడ్యుకేషన్ ప్రతినిధి కృష్ణకర్ రావు అన్నారు. రాజంపేట్ మండలంలోని తలమడ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు విజయ స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ బ్రిడ్జి ఫర్ ఎడ్యుకేషన్ ప్రతినిధులు కృష్ణాకర్ రావు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి విజయం కోసం పట్టుదలతో శ్రమిస్తేనే సాధ్యం అని, ఒక ప్రణాళికతో చదువుతూ ఆత్మవిశ్వాసంతో భయం లేకుండా పరీక్షలు రాసి విజయాన్ని సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, సంస్థ ప్రతినిధులు అన్వేష్, సంపత్, కృష్ణప్రసాద్, మనోహర్, సురేష్, హరీష్, కోటేష్‌కుమార్, పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాపాలన సేవా కేంద్రాన్ని అర్హులు ఉపయోగించుకోవాలి

- ఎంపీడీఓ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-ఏర్గట్ల



ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గృహజ్యోతి, మహాలక్ష్మీ పథకాలకు దరఖాస్తు చేసుకుని అవి రానివారు ప్రజాపాలన కేంద్రంలో సరి చేయించుకోవాలని ఎంపీడీఓ వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. లబ్దిదారునికి అన్ని అర్హతలు ఉన్నా పథకానికి అర్హులుగా కంప్యూటర్ చూపకపోవడంతో ఆందోళన వ్యక్తంచేశారు. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట లబ్దిదారులు బారులు తీరారు.

కేజీబీవీలో మెడికల్ క్యాంపు

నవతెలంగాణ-రామారెడ్డి



మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం రామారెడ్డి పిహెచ్సి వైద్యులు సురేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య క్యాంపును నిర్వహించారు. విద్యార్థులకు పలు పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. రక్త పరీక్షల కోసం విద్యార్థులను టీ హబ్ రిఫర్ చేసినట్లు వైద్యులు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వెంటనే తెలియజేయాలని, వేసవికాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పదవ తరగతి పరీక్షలు ఒత్తిడి లేకుండా, ప్రశాంతంగా వ్రాయాలని సూచించారు. కార్యక్రమంలో ఆయుర్వేదిక్ వైద్యురాలు చైతన్య, సిబ్బంది భీం, శ్రీహరి, దోమల శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన



మాట్లాడుతున్న పోలీసులు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని రెడ్డిపేటలో అడవి అధికారుల సమక్షంలో బుధవారం వన్యప్రాణులపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారి శంకర్ మాట్లాడుతూ.. వన్యప్రాణులను రక్షించవలసిన బాధ్యత మనందరిపై ఉందని, వన్యప్రాణులను వేటాడిన, వన్యప్రాణుల మాంసాన్ని విక్రయించిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని జైలుకు పంపుతామని, అడవిలో చెట్లను నరికిన, ఇసుకను తరలించిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ జయశ్రీ, రామ లీల, శేఖర్ రెడ్డి, శ్రీధర్, సుధీర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

లిల్లీపుట్ పాఠశాలలో యురేకా సైన్స్ ఫెయిర్

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని లిల్లీపుట్ పాఠశాలలో యురేకా సైన్స్ ఫెయిర్ బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా కమిషనర్ రాజు, లైఫ్ హాస్పిటల్ వైద్యులు రామగిరి భాను, డాక్టర్ చిలుక శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. కార్యక్రమంలో వివిధ రకాల సైన్స్ ప్రాజెక్ట్ వర్క్ మోడల్స్ విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన వివిధ రకాల వర్క్ మోడల్ అందర్నీ ఎంతగానో అలరించాయి హర్రర్ రూమ్ 3డి షో హెడ్ ఆన్ ది టేబుల్ మ్యాజిక్ షో జూ పార్క్ వివిధ రాష్ట్రాల మోడల్ డ్రెస్సులతో చిన్నారులు ఎంతగానో ముస్తాబై అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నారు. శివుని దేవాలయం విశేషం. కార్యక్రమానికి వివిధ పాఠశాల యజమాన్యాలు, ప్రిన్సిపాళ్ల విద్యార్థులు తరలివచ్చారు, ముఖ్య అతిథులుగా విచ్చేసిన లీడ్ సెంట్రల్ అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ రామగిరి బాను మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో చక్కగా ప్రాజెక్టులు చేశారని ఎంతో చక్కగా వివరించారని ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా చెప్పడం ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించిందని విద్యార్థులను అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ తమ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ఇంత ఘనంగా నిర్వహించడం గర్వంగా ఉందని అన్నారు. మూఢనమ్మకాలు వంటి వాటిని తొలగించి విజ్ఞాన శాస్త్రంపై మంచి జ్ఞానాన్ని అందించే దిశగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు, రామకృష్ణ, ప్రిన్సిపాల్ దాసు, ముఖ్య అతిధులు పాల్గొన్నారు.



5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

గురువారం | మార్చి 07, 2024 | www.navatelangana.com

బోరు మోటర్ ప్రారంభం



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రం శివారులోని పెద్దగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం స్వాగత తోరణం వద్ద బోరు మోటర్ ను బుధవారం ప్రారంభించారు. పెద్దగుట్ట పైన కొలువై ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద భక్తులకు నీటి సౌకర్యం కల్పించేందుకు ఇటీవల గుట్ట కింద భక్తుల సహకారంతో స్వాగత తోరణం సమీపంలో బోరు వేశారు.బుధవారం మోటార్ బిగించి నీటిని ప్రారంభించారు. పుష్కలంగా నీరు రావడం పట్ల గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

ప్రజాపాలన సేవ కేంద్రానికి వెల్లువెత్తిన దరఖాస్తులు

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రంలో దరఖాస్తు చేయడానికి బుధవారం వరుసలో నిలబడ్డారు. అధికారులు ప్రత్యేకంగా టోకెన్ ఇచ్చి వరుస క్రమంలో దరఖాస్తులు స్వీకరించారు.. కరెంట్ బిల్లు వచ్చిన వారు.. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన వారు దరఖాస్తులను అందజేసి రసీదు తీసుకున్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు వహీద్ దగ్గరుండి పలువురికి సూచనలు అందజేశారు



దరఖాస్తులు అందజేస్తున్న లబ్దిదారులు

ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలి

- హామీలను ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి
- కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు
- ధర్నాల్లో ఎమ్మెల్యే వేముల, మేయర్

నవతెలంగాణ-కంఠేశ్వర్/బాల్కొండ

కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగా చేపట్టాలని, అదేవిధంగా ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని, కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు గణేష్ బిగాల ఆదేశాల మేరకు ధర్నా చౌక్‌లో ఎల్‌ఆర్ఎస్ ఉచితంగా క్రమబద్దీకరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఎల్‌ఆర్ఎస్ ను ఉచితంగా చేపట్టాలని, రాష్ట్రంలో 25.44 లక్షల మంది ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తుదారుల నుంచి రూ.20వేల కోట్లు వసూలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతుందని అన్నారు. కాంగ్రెస్ మంత్రులుఉత్తంకుమార్ రెడ్డి, బట్టి విక్రమార్క, సీతక్క, ఎల్‌ఆర్ఎస్ డబ్బులు కట్టవద్దని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉచితంగా ఎల్‌ఆర్ఎస్ అమలు చేస్తామని చెప్పారని తెలిపారు. ప్రజల దగ్గర నుంచి ఎలాంటి చార్జీలు వసూలు చేయకుండానే రెగ్యులరైజ్ చేస్తామన్న హామీకి కట్టుబడి ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కరెంటు కోతలు మొదలయ్యాయని, రైతులు నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టడమే కాకుండా ఫ్రీ బస్సులు పెట్టి ఎక్కువ బస్సులు నడపకుండా మహిళల మధ్య గొడవలకు దారి తీస్తున్నారని తెలిపారు. ఎల్‌ఆర్ఎస్ ఉచితంగా చేయాలని లేని పక్షంలో ఈనెల 7న జిల్లా కలెక్టర్, ఆర్డీవోలకు వినతి పత్రాలను అందజేస్తాం అని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి బాజిరెడ్డి జగన్, పార్టీ నగర అధ్యక్షులు సిర్ప రాజు,కార్యదర్శి ఎనగందుల మురళి, మీర్ మజాజ్ అలీ ప్రభాకర్ రెడ్డి, దండు శేఖర్, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, సుదాం రవి చందర్, ఫయాజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చింది



కంఠేశ్వర్ : ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



బాల్కొండ : ర్యాలీగా వెళ్తున్న ఎమ్మెల్యే వేముల, నాయకులు

ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలి
మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

బాల్కొండ : ప్రభుత్వం ఎల్‌ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బాల్కొండ మండల కేంద్రంలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని దుయ్యబట్టారు. ఇన్నిరోజులు ఓపికతో భరించాము ఇక ఆట మొదలైందని, ప్రభుత్వ తప్పుల పై వేట కూడా ఈరోజు నుండి ప్రారంభమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేవరకు నిలదీస్తూనే ఉంటామని హెచ్చరించారు. మూడు నెలలు అయినా రైతులకు ఇంకా రైతుబంధు వారి ఖాతాలో పడలేదని, అధికారం లోకి వచ్చి కాంగ్రెస్ అమలు చేసింది ఉచిత బస్సు ప్రయాణం ఒకటేనని, ఉచిత బస్సుతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారుని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్‌ఆర్ఎస్‌తో ఒక్కో ప్లాట్‌పై లక్ష రూపాల చొప్పున ప్రభుత్వం గుంజేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని, ఎల్‌ఆర్ఎస్ వల్ల 25 లక్షల మందికి నష్టం జరుగుతుందని తెలిపారు. ఉచితంగానే ఎల్‌ఆర్‌ఎస్‌ను వర్తింపజేసేవరకు పోరాటం ఆపేదిలేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఎల్‌ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయించుకుంటే సిఎం రేవంత్‌రెడ్డితోపాటు ఉత్తం కుమార్‌రెడ్డి, సీతక్క, కోమటి రెడ్డిలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను వేధిస్తున్న అధికారులకు, పోలీసులకు మేము అధికారంలోకి రాగానే బుద్ధి చెప్తామని, అక్రమ కేసులు పెడితే తగిన మూల్యం తప్పదని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ శ్రీధర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత ఉద్యోగ శిక్షణ, ఉపాధి అవకాశాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధిరంగాల్లో ఉచిత శిక్షణ ఉపాధి అవకాశాలు 18 నుండి 30 ఏండ్ల వయసు కలిగిన నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత ఉద్యోగ శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తారని నిపుణ్ ఎడ్యుకేషనల్ సంస్థ డైరెక్టర్ మంజుల ఆకాశ్ బుధవారం పేర్కొన్నారు. హెల్త్‌కేర్, డిజిటల్ ఎంటర్ పెన్యూర్షిప్ ఐటి, ఎంటాయిడం తదితర రంగాలలో ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తారని, ఆసక్తి కలిగిన యువత యువకులు తమ ఆధార్ కార్డ్, 10వ తరగతి మెమో పాస్ పోర్ట్ సైజు ఫొటోతో నిజామాబాద్ గాంధీ చౌక్‌లోని కార్యాలయంలో హాజరు కావాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

- రెండవ రోజు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె



సమ్మెలో కూర్చున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో పని చేస్తున్నా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం తెలంగాణ యూనివర్సిటీలో రెండవ రోజు సమ్మె కొనసాగుతోంది. ఈ సందర్భంగా జౌట్‌సోర్సింగ్ ఉద్యోగులు మాట్లాడుతూ.. యూనివర్సిటీ ఏర్పడినప్పటి నుంచి వివిధ సెక్షన్లలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో 272 మంది పనిచేస్తున్నారని , వారికి సరైనటువంటి జీతాలు ఇవ్వటం లేదని , సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగులందర్నీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమ్మె లో ఐఎఫ్టియు నాయకులు పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల

నవతెలంగాణ-బాల్కొండ

ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండల కేంద్రంలో బుధవారం పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. బీసీ విభాగం మండల ఉపాధ్యక్షుడు ఉప్పర్ మధు సూదన్, మహేందర్, రాం చందర్ వారి తల్లీ ఇటీవల కాలం చేయడంతో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే బాల్కొండ సొసైటీ డైరెక్టర్, మాజీ ఎంపీటీసీ డాక్టర్ ప్రసాద్ గౌడ్ అనారోగ్యంతో ఉండడంతో ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి, సీనియర్ నాయకులు లింగాగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల విద్యా సాగర్, గ్రామ శాఖ అధ్యక్షుడు సాగర్ యాదవ్, నాయకులు కన్న పోశెట్టి,మాజీ ఉపసర్పంచ్ షేక్ వాహబ్, మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఫయాజ్, మాజీ వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మాజారోద్దీన్, నాయకులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

పన్నుల వసూలుకు సహకరించాలి

- టీం లీడర్ బి కవిత



పనులు వసూలు చేస్తున్న కార్యదర్శి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

గ్రామాలోల పేరుకుపోయిన ఇంటి పన్నుల వసూళ్లకు గ్రామస్తులు సహకరించాలని, గ్రామపంచాయతీలో డబ్బులు ఉంటేనే గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చని పంచాయతీ కార్యదర్శుల ప్రత్యేక టీం లీడర్ బి కవిత అన్నారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా డిచ్‌పల్లి మండలంలోని నర్సింగ్‌పూర్ గ్రామంలో బుధవారం ఇంటింటికి తిరుగుతూ ఇంటిట్యాక్సును వసూలు చేశారు. ఈ సందర్భంగా కే కవిత మాట్లాడుతూ జిల్లా, మండల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో పేరుకుపోయిన పనులను వసూలు చేయడానికి ప్రత్యేక టీమ్లను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు ఉదయం నుంచి సాయంత్రం వరకు పన్ను వసూల చేయడం జరుగుతుందని, గ్రామాల్లో ప్రజలు కూడా టీంకు సహకరించి పన్నులను చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రంజిత్, నర్సింగ్ పూర్ కార్యదర్శి శ్రీనివాస్, మిట్టపల్లి కార్యదర్శి నరేష్, లావణ్య రాంపూర్ డి కార్యదర్శి దివ్య, గంగా కిషన్, కారోబార్ రాజేశ్వర్, తదితరులు ఉన్నారు.

జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ మెడికల్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో బుధవారం మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిర, నిజామాబాద్ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి ఏ డి సంతోష్ కుమార్‌ను కలిసి విన్నవించారు. ఈసందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వై ఓమయ్య, జిల్లా అధ్యక్షులు పి సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి హైమద్ బేగం మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, కార్మికులకు ప్రభుత్వ ఒప్పంద ప్రకారం సంవత్సరానికి 23 సెలవులు ఇవ్వాలని తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని లేకుంటే ఈనెల 24 నుండి సమ్మె నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి డి భాగ్యలక్ష్మి, నాయకులు నర్సయ్య, స్వరూప, కవిత పాల్గొన్నారు.

3 లక్షల ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్‌లోని గాజుల్‌పేట్ ప్రాంతానికి చెందిన సునీత, ప్రశాంత్ కుటుంబీకులకు రూ.లక్ష50వేల చొప్పున అందజేశారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారు అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణను సంప్రదించారు. ఒకొక్కరికి లక్షా50వేల రూపాయల చొప్పున ఎల్‌ఓసి కాపీలను బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

బోధన్ అభివృద్ధిపై ఏపార్టీకీ చిత్తశుద్ధి లేదు

- బీఎస్పీతో ఇక సంబంధం లేదు
- అమర్‌నాథ్ బాబు



నవతెలంగాణ-బోధన్

బోధన్ నియోజకవర్గ అభివృద్ధిపై ఏ పార్టికి చిత్తశుద్ధి లేదని పెంటాఖుర్దు సొసైటీ చైర్మెన్ అమర్ నాథ్ బాబు అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలో ఆయన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను గతంలో టీఆర్ఎస్ పార్టీలో కొనసాగిన, ప్రస్తుతం బీఎస్పీ పార్టీలో ఉన్న తనకు ఏ పార్టీలో సభ్యత్వం లేదని, ఇక నుంచి ఏ పార్టీతో సంబంధం లేదని అన్నారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిజామాబాద్ జిల్లా , రాష్ట్ర స్థాయి సమీక్ష చేసిన వెళ్లడం జరిగిందని కాని బోధన్ పర్యటనకు, సాలూరకు వస్తే తనకు కనీసం సమాచారం లేదన్నారు. ప్రస్తుతం టీఆర్ఎస్, బీఎస్పీ పొత్తుతో తనకు పార్టీతో సంబంధం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పెద్దలు భాన్సువాడ, రుద్రూర్‌లో అభివృద్ధి పనులకు ముందుకు వస్తారు కానీ బోధన్ నియోజకవర్గాన్ని ఎందుకు పట్టించుకోరని అన్నారు. బోధన్‌కు సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్న సుదర్శన్ రెడ్డికి ఎందుకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే షకీల్ స్వార్థ పూరితంగా పాలించారని, ప్రస్తుత ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బోధన్ అభివృద్ధికి పాటుపడాలన్నారు. బోధన్‌లో నర్సింగ్ కాలేజీ ఏర్పాటుతో పాటు జేఎన్టీయూ కాలేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఆలీసాగర్, కందకుర్తి ప్రాంతాలను పర్యటక స్థలాలుగా మార్చాలని డిమాండ్ చేశారు.

సీసీ రోడ్డు పనులకు భూమి పూజ



భూమిపూజ చేసిన నాయకులు

నవతెలంగాణ-నందిపేట్

మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంద మహిపాల్ మాట్లాడుతూ ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి చొరవతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన ఐదు లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆర్మూర్ నియోజ కవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బైండ్ల ప్రశాంత్ సిద్దపూర్ ఎంపీటీసీ బాత్తుల శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు యూసఫ్, కదిర్, సిద్దాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగారెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

సమస్య వస్తే సైబర్ క్రైమ్‌కు సమాచారం అందించాలి

- డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి

నవతెలంగాణ ఆర్మూర్

ఏవైనా సమస్యలకు గురైన సైబర్ క్రైమ్ కు సమాచారం అందించాలని డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి అన్నారు .పట్టణంలోని సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాలలో బుధవారం సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాల గురించి వివరించారు. ఇటీవల పోలీస్ బృందం వారి తరపున జరిగిన జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడల్లో కెప్టెన్‌గా వ్యవహరించి బంగారు పతకం సాధించిన అజ్మీర ఇందును డీఎస్పీ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సిఐ రవికుమార్, ఎస్సై ప్రవల్లిక, కళాశాల ప్రిన్సిపల్ ధనవేని, వైస్ ప్రిన్సిపాల్ శరణ్య, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



అజ్మీర ఇందును సన్మానిస్తున్న పలువురు

అక్రమ ఇసుక డంపు స్వాధీనం

- అనుమతులు లేకుండా తరలిస్తే చర్యలు
- ఎస్సై మనోజ్ కుమార్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని కొత్త కోరుట్ల తండా గ్రామ పంచాయతీ పరిధిలోని అక్రమంగా నిలువచేసి ఉంచిన ఇసుక డంపును పట్టుకుని సీజ్ చేసి రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై బి మనోజ్ కుమార్ తెలిపారు. కొత్త కోరుట్ల తండా సమీపంలోని ఓక చోట లింగపూర్ వాగు నుండి కొందరు అక్రమార్కులు ఇసుక డంపును పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసి డంపును పట్టుకున్నట్లు వివరించారు. దీని విలువ సుమారు రెండు లక్షల వరకు ఉంటుందనే అంచన ఉందన్నారు. రాత్రి సమయంలో గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా ఇసుక తరలిస్తు 4000 వేల నుంచి 5000 వేల వరకు విక్రయించుకుంటున్నారని ఎస్సై తెలిపారు. పట్టుకున్న డంపును తదుపరి చర్యల నిమిత్తం ఇందల్ వాయి రెవెన్యూ అధికారి మోహన్ కు అప్పగించినట్లు వివరించారు. ఎవరైనా అక్రమంగా ఇసుక తరలించిన అలాంటి వారిపై పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు ఇప్పటికైనా ఇసుక వ్యాపారం చేసేవారు మానుకోవాలని వారికి సలహా ఇచ్చారు. ఎవరైనా ఇసుక తరలించిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ కిషోర్ కానిస్టేబుల్ నవీన్ హెూంగార్డ్ రమేష్, అసిస్టెంట్ సర్వేయర్, వీఆర్ఏలు పాల్గొన్నారు.



ఇసుక డంపు పర్శిఈలిస్తున్న ఎస్ఐ

జర్నలిజంలో మహిళల పాత్ర కీలకం

- మేయర్ నీతు కిరణ్
- ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జర్నలిజంలో మహిళల పాత్ర ఎంతో కీలకమైందని నగర మేయర్ నీతూ కిరణ్ అన్నారు. మీడియా రంగంలో పురుషులతో సమానంగా మహిళా జర్నలిస్టులు నేడు పోటీ పడుతుండటం విశేషమని ఆమె కొనియాడారు. బుధవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మేయర్ నీతూ కిరణ్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి హాజరయ్యారు. మహిళా జర్నలిస్టులతో కలిసి క్యారం ఆడారు. వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న మహిళా జర్నలిస్టులు యాంకర్లు, సబ్ ఎడిటర్లను ఘనంగా సన్మానించారు. మహిళా జర్నలిస్టుల ఆధ్వర్యంలో అతిథులను సన్మానించి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇతర వృత్తులతో పోలిస్తే మీడియా రంగం లో మహిళలు పనిచేయడం, వార్తా సేకరణలో పోటీపడటం ఎంతో కష్టమని మేయర్ నీతూ కిరణ్ అన్నారు. ఎంతో మంది శ్రమిస్తేనే... ఒక వార్త, ఒక కథనం... ప్రజల్లోకి వెళ్తుందని వివరించారు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు మీడియా రంగంలోనూ రాణించాలని మేయర్ పిలువునిచ్చారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలని అన్నారు. నిజాన్ని నిర్భయంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళేది ఒక్క మీడియాతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత అన్నారు. కులం కంటే కలం గొప్పదని జర్నలిస్టులు రాసే ప్రతివార్త సమాజానికి ఒక మంచి సందేశంగా ఉండాలని సూచించారు. మహిళా జర్నలిస్టులు సంగీత (24ఐ7), లావణ్య (జీటిపిఎల్), శ్రీవాణి (ఇందూరు నేత్రం), అనిత (నవ తెలంగాణ), అర్చన (కె6), సంధ్య(కె6), సలేహ (ఉర్దూ రోష్ని), వాని (కె6), సోనీ (భారతి డిజిటల్), తులసి (సిటీ కేబుల్), ఆస్రా (అప్నా ఉర్దూ)లను సన్మానించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, శేఖర్, కోశాధికారి సందీప్, నిర్వహణ కార్యదర్శి మోహన్, ప్రెస్ క్లబ్ కమిటీ, సివియర్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



మహిళా దినోత్సవంలో పాల్గొన్న మహిళా జర్నలిస్టులు



నవతెలంగాణ సబ్‌ఎడిటర్ అనితకు సన్మానం

మహిళల హక్కుల కోసం ఐక్యంగా పోరాడుదాం

- పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు పద్మక్క

నవతెలంగాణ-ఆర్మూర్

మహిళా హక్కుల కోసం ఐక్యంగా పోరాడుదామని, దేశ జనాభాలో సగం మనం, ఉత్పత్తిలో క్రియాశీల పాత్ర పోషిస్తున్న మహిళలను రెండవ శ్రేణి పౌరులుగా భావించడం భావ్యం కాదని పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు లక్ష్మక్క అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని మేడిదపల్లి గ్రామంలో బుధవారం సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ. నేటికీ మహిళలపై వరకట్న హత్యలు, ప్రేమోన్మాద దాడులు జరుగుతూనే ఉన్నాయని తెలిపారు. కుటుంబంలో ఆడపిల్లలు అంటే తక్కువ అనే భావన కలిగి, ప్రాధాన్యత తగ్గించి చూస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నేడు అన్ని రంగాల్లో ముందుకొస్తున్న మహిళలను వెనక్కి కొట్టే కుట్ర చేస్తున్నారని, అందుకే మహిళలు ఐక్యంగా హక్కుల కోసం ఉద్యమించాలని ఆమే పిలుపును ఇచ్చారు. సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి దాసు మాట్లాడుతూ పితృస్వామ్య అణచివేత, కుటుంబ హింస, లైంగిక వేధింపులకు, హిందుత్వ కార్పొరేట్ శక్తుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలని మహిళలోకానికి పిలుపునిచ్చారు. "బేటి పడావో బేటి బచావో "నినాదం ఇచ్చిన మోడీ వారి భవిష్యత్తు కోసం ప్రత్యేక నిధి కేటాయించి కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య శివాజీ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు సత్యమ్మ, ఎర్రక్క, లావణ్య, బెస్త లక్ష్మి, మల్లమ్మ తదితరులు పాల్గొన్నరు.